తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 157 సోమవారం 8 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5


# సాగునీటి ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్‌తో పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్? ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయని, భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసిందన్నారు. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయని చెప్పారు. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ తక్కువ ఖర్చుతో పూర్తయ్యే

2 లో

# నాకోసం చేసిన ఆందోళనలు చూసి గర్వపడ్డా

## ఏపి సిఎం చంద్రబాబు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా నందమూరి సుహాసిని, బక్కిన నరసింహులు, అర్వింద్ కుమార్ గౌడ్, నన్నూరి నర్సిరెడ్డి తదితరలు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్వైభవం వస్తుందని, ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు

2 లో

# హైదరాబాద్‌లో బోనాల సందడి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని భాగ్యనగరంలో బోనాల సందడినెలకొంది.గోల్కొండ జగదాంబిక మహంకాళీ ఎల్లమ్మ బోనాలు గోల్కొండ బోనాల ఉత్స వాల నిర్వాహకుల

2 లో

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోంది

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. టీచర్లు, పుస్తకాలు, దుస్తుల కొరత, వేతనాల చెల్లింపుల ఆలస్యం వంటి సమస్యలు విద్యా వ్యవస్థను పట్టి పీడిస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కూడా సీఎం వద్దే ఉన్న సమస్యల మీద ఎందుకు దృష్టి



పెట్టడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన టీచర్లు, విద్యా ర్థులు పాఠశాలలకు శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.మన ఊరు మన బడి' కార్యక్రమాన్ని రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన పథకం కింద విధులు నిర్వర్తిస్తున్న 54,201 మంది వంట మనుషులు, హెల్పర్లకు ఏడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని

2 లో



# మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయా రిలాక్స్‌గా ఉన్నా జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్

సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు : గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందుకు చాలా ప్రశాంతంగా ఉన్నానని, తాను ఇప్పుడు రిలాక్స్ అవుతున్నానని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా తాను ఓడిపోయానని బాధపడొద్దని చెప్పారు. సంగారెడ్డిలో ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన కార్యక్రమాలు నిర్వహించారు.

2 లో

# ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేశారు



షాద్ నగర్, తెలంగాణ ముచ్చట్లు : ధనిక రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనవసరంగా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందని విమర్శించారు. ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన రాగి సంకటి , నాటు కోడి పులుసు కేసీఆర్ తిన్నప్పుడు నిరంజన్ రెడ్డి ఎక్కడ పోయారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ కాపాడుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు.బీజేపీకి ఓట్లు వేయించమన్నది కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులని అన్నారు.

2 లో

# కశ్మీర్ దాడుల వెనుక లష్కరే మోస్ట్ వాటెండ్ టెర్రరిస్ట్.. పాక్ నుంచే ఆపరేషన్



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : జమ్మూకశ్మీర్‌లో తాజా ఉగ్ర దాడుల వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా టెర్రరిస్ట్ సైఫుల్లా సాజిద్ జట్ హస్తం ఉందని భద్రతా సంస్థలు వెల్లడించాయి. పాక్‌లోని పంజాబ్ రాష్ట్రం కసూర్

2 లో

# కోట్ల రూపాయల ఆశ చూపినా పార్టీ మారలేదు: మంత్రి సీతక్క

హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు : నగరంలో ఏర్పాటు చేసిన "రణధీర సీతక్క" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. సీతక్క జీవిత నేపథ్యంతో అస్నాల శ్రీనివాస్ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క తన జీవిత విశేషాలను తలచుకుని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.." నేను చదువుకుంటున్న రోజుల్లో నక్సలైట్ అవుతానని అనుకోలేదు. విప్లవ ఉద్యమం నుంచి ఇవాళ ప్రజాసేవలో ఉన్నాను. పేదలను



అసహ్యించుకునే వాళ్లు రాజకీయాల్లో ఎక్కువగా ఉన్నారు. పేదరిక నిర్మూలన జరిగితేనే నా లక్ష్యం నెరవేరినట్టు. తెలంగాణ ప్రజల పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడింది.

2 లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
అనునిత్యం ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
సోమవారం 8 -07- 2024



# సంపాదకీయం

## రుషికొండ ప్యాలెస్.. వెలుగులోని మరో సంచలన అంశం!

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో తీవ్ర వివాదాస్పదమైన అంశం.. రుషికొండ. విశాఖపట్నంలో సముద్ర తీరాన ఉన్న బీచ్ ఒడ్డున ఉన్న రుషికొండకు నున్నగా గుండు కొట్టినట్టు కొట్టి వాటిపైన పర్యాటక రిసార్టుల ముసుగులో జగన్ ప్యాలెస్ నిర్మించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఇందుకు ప్రభుత్వం దాదాపు రూ.550 కోట్ల ఖర్చు చేసిందనే ఆరోపణలున్నాయి. చివరకు జగన్ విశాఖ నుంచి పరిపాలించడానికి రుషికొండపై నిర్మించిన ఈ భవనాలయితే అనుకూలంగా ఉంటాయని.. ఐఏఎస్ అధికారులతో నియమించిన త్రీమెన్ కమిటీతో చెప్పించిందనే విమర్శలున్నాయి.ఎన్నికల ఫలితాల్లో జగన్ కు అనుకూలంగా ఫలితాలు వచ్చి.. వైసీపీ ప్రభుత్వం మళ్లీ ఏర్పడి ఉంటే ఈపాటికి రుషికొండపై ఉన్న భవనాల్లో జగన్ కొలువుదీరేవారు. తన ప్రమాణస్వీకారం విశాఖలోనే ఉంటుందని.. జూన్ 9 ప్రమాణస్వీకారం చేస్తానని ఎన్నికల ముందు జగన్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే తాను ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలిచినట్టు వైసీపీ ఎన్నికల్లో దారుణ ఓటమిని మూటగట్టుకుంది. దీంతో జగన్ ఆశలు ఆవిరయ్యాయి. కాగా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రుషికొండవైపు ఎవరినీ వెళ్లనీయలేదు. పర్యాటకులతోపాటు చివరకు జనసేనాని పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు తదితరులను సైతం అడ్డుకున్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్, అటవీ శాఖల అనుమతులు కూడా తీసుకోకుండా రుషికొండను తొలిచి ఈ భవనాలను నిర్మిస్తున్నారని హైకోర్టులో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రుషికొండ ప్యాలెస్ ఏ రేంజులో ఉందో ప్రపంచానికి వెల్లడైంది. అంతర్జాతీయ స్థాయి ఇంటీరియర్ తో దీన్ని నిర్మించారని స్పష్టమైంది. కేవలం ఒక్క బాత్ టబ్బుకే రూ.30 లక్షలు చెల్లించారని తేలింది. ఇంకా స్పాలు, విశాలమైన బెడ్ రూములు.. ఇలా ప్రతి ఒక్కటీ కళ్లు చెదిరే రేంజులో ఉన్నాయి. కాగా రుషికొండపై నాటి సీఎం జగన్ కుటుంబం కోసం నిర్మించిన ఆ భవనాలకు విద్యుత్ శాఖ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేశారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన ఈ భవంతులకు వాడిన విద్యుత్ కు సంబంధించి రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని విద్యుత్ శాఖ ఈ నోటీసులు ఇచ్చింది. కాగా రుషికొండ భవంతులకు రెండు హెచ్‌టీ విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నారు. ఇందులో ఒకదానికి (వీఎస్‌పీ2335) నెలకు సగటున రూ.80 వేలు, మరో సర్వీస్(వీఎస్‌పీ2322)కు నెలకు సగటున రూ.7 లక్షలు బిల్లు వస్తోందని చెబుతున్నారు. ఈ భవనాల్లో ప్రస్తుతం ఎవరూ ఉండకపోయినా విద్యుద్దీపాలతో మెరుపులు మెరిపిస్తున్నారు. దీంతో రోజుకు రెండు వేల యూనిట్ల విద్యుత్ కాలుతోందని చెబుతున్నారు. ఈ క్రమంలో గత ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది మే నెల వరకు రెండు సర్వీసులకు కలిపి రూ.54.52 లక్షల బిల్లు బకాయిలు ఉన్నట్టు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే ఈ భవంతులకు నోటీసులు జారీ చేసి పదిహేను రోజుల్లోగా చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ రూ.54.52 లక్షల బిల్లులకు జూన్ నెల బిల్లు మరో రూ.6 లక్షలు కలిపి మొత్తం రూ.60 లక్షలు చెల్లించాలని కోరారు. తవ్వే కొద్దీ రుషికొండ భవంతుల్లో అవినీతి, అక్రమాలు బయటపడుతున్నాయని కూటమి నేతలు అంటున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరెన్నో గుట్టుమట్లు వెలుగు చూస్తాయని చెబుతున్నారు.




## నాగిలిగుండా లో ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండలం నాగిలిగొండా ఎస్సీ కాలనీ నందు ఘనంగా ఎం ఆర్ పి ఎస్ 30వ ఆవిర్భవ దినోత్సవమరియు ఎమ్మార్పీఎస్ రథసారథి వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతకాని మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చాట్ల భగవాన్, చాట్ల చినరాదయ్య, చాట్ల పెదరాజయ్య, చాట్ల నరసరావు, చాట్ల బాబు, వేర్పులి వెంకటి, చాట్ల కోటేశ్వరరావు, చాట్ల ప్రభాకర్, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీ తైబజార్ ఆర్థిక నిధులపై విచారణ జరపాలి

### - వనపర్తి కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి మున్సిపాలిటీ తై బజారు ఆర్థిక నిధులపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని వనపర్తి కంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద ముదిరాజ్ అన్నారు. ఆర్థిక నిధులపై స్పష్టత ఇవ్వాలని కోరారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారులతో తైబజారు పేరుతో 5నుంచి 10రూపాయలు వసూలు చేస్తున్నామని అధికారులు తెలుపుతున్నారు.కాని ఒక చిరువ్యాపారితో 20 రూపాయల నుంచి వ్యాపారాని బట్టి వసుళ్లకు పాల్పడట్లు ప్రజలు తెలుపుతున్నారు. గత ఏప్రిల్ లో తై బజారు టెండర్ ని ఒక వ్యక్తి 26లక్షలకు దక్కించుకున్నారని సమాచారం. గత కొన్ని రోజులు గా తై బజార్ వసుళ్లు నిలిపెశారు ఇంతకు వనపర్తి మున్సిపాలిటీ తై బజార్ దినసరి ఆదాయ ఎంత సంవత్సర ఆర్థిక ఆదాయం ఎంత ఆ నిధులు ఎం అవుతున్నాయి అనే అంశం పై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.మున్సిపాలిటీ శాపింగ్ కాంప్లెక్స్ లలో రెంట్స్ పై అధికారులు దృష్టి సాగించాలి గతం లో పట్టణ శుభ్రతకు ఒక మిషన్ తెచ్చారు.ఆ మిషన్ కి అధిక సంఖ్యలో ఆర్థిక నిధులు కేటాయి%శీ%చారు ఆ మిషన్ ఏమైంది నూతన ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టణ అభివృద్ధి కోసం నిర్వహించే కౌన్సిల్ సమావేశాని కి మీడియా ను అనుమతి ఇవ్వాలి లేదా వీడియో రికార్డు బహిరంగ పరచాలని కోరారు.

## కశ్మీర్ దాడుల వెనుక లష్కరే మోస్ట్ వాటెండ్ టెర్రరిస్ట్.. పాక్ నుంచే ఆపరేషన్

జిల్లా షాంగమాంగ గ్రామానికి చెందిన సైఫుల్లా కరడుకట్టిన తీవ్రవాదని, ఆయనపై 10 లక్షల రివార్డు కూడా ఉందని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి.ఇస్లామాబాద్‌లోని బేస్ క్యాంప్ నుంచి సైఫుల్లా తన కార్యకలాపాలు సాగిస్తుండగా, భారత సంతతికి చెందిన ఆయన భార్య అతనితో ఉంటూ సహకరిస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి గతంలో సైఫుల్లా ఉగ్ర కార్యకలాపాలు సాగించే వాడు. ప్రస్తుతం లష్కరేలో కొత్తవారిని చేర్చుకోవడం, పాక్ సరిహద్దుల నుండి భారతలోకి చొరబడే టెర్రరిస్టులకు సహాయం అందించడం చేస్తున్నాడు. లష్కరే ఆపరేషన్ కమాండర్‌గా కూడా వ్యవహరిస్తూ టెర్రర్ ఫండింగ్‌లో చురుకుగా వ్యవహరిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా కశ్మీర్ లోయలో పలు ఉగ్రదాడుల్లో అతని హస్తం ఉంది.

## నాకోసం చేసిన ఆందోళనలు చూసి గర్వ పడ్డా

టీడీపీ ఉంటుందని, తెలుగు జాతి అనేక సంక్షోభాలు ఎదుర్కొందన్నారు. టీడీపీ కూడా రాజకీయంగా అనేక సంక్షోభాలు ఎదుర్కొందని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ టీడీపీ ఎదిగిందన్నారు. తెలంగాణలో అధికారం లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదని కొనియాడారు. తెలంగాణ టీడీపీ శ్రేణులు ఏపీలో తన విజయానికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీడీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల అభిమానం చూస్తుంటే తనకు ఉత్సాహం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.తనను ఏ కారణం లేకుండానే జైలులో పెట్టారని, తన కోసం హైదరాబాద్ వాసులు చేసిన ఆందోళన మరిచిపోలేనని, తనకు మద్దతుగా గచ్చిబౌలిలో నిర్వహించిన సభ మర్చిపోలేనని చంద్రబాబు అన్నారు.తన కోసం చేసిన ఆందోళనలు చూసి గర్వపడ్డానని,తన జన్మధన్యమైందని అనిపించిందని చంద్రబాబు అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందని, తెలంగాణ సీఎం రేవంత్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని, తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువన్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటేనే సమస్యల పరిష్కారం అవుతుందని, తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019 తర్వాత ఏపీలో విధ్వంసం జరిగిందని, విభజన వల్ల జరిగిన నష్టం కంటే..వైసీపీ పాలనలో జరిగిన నష్టమే చాలా ఎక్కువని చంద్రబాబు అన్నారు. ఏపీని గట్టెక్కించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఏపీలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికామని, తెలుగువారు గ్లోబల్ నాయకులుగా ఎదగాలని సూచించారు. బ్రిటన్ ఎన్నికల్లో 25 మంది భారతీయులు గెలిచారన్నారు. మోదీ వికసిత్ భారత్‌లో తెలుగు జాతి మొదటిస్థానంలో ఉంటుందని, 2047 నాటికి భారత్ నెంబర్ వన్‌గా ఎదుగుతుందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సాగునీటి ప్రాజెక్ట్‌లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

ప్రాజెక్టులు, వీలైనంత త్వరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్‌లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీలంవాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోట్ల రూపాయల ఆశ చూపినా పార్టీ మారలేదు: మంత్రి సీతక్క

రాజకీయ నేతలు తప్పులు చేస్తే మేధావివర్గం తట్టి చెప్పడానికి ముందుకు రావాలి. రాజకీయంగా నన్ను ఎదుర్కొనే సత్తాలేక వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. నన్ను దెబ్బకొట్టాలని పదేపదే దుష్ప్రచారాలు చేస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు పంపించా. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి గోండులకు అవకాశం రాలేదు, ఎవ్వరూ మంత్రి కాలేదు. నాకు ఆ పదవి వస్తే బీఆర్ఎస్ వాళ్లు ఓర్వటం లేదు. నా ఉద్యమ జీవితాన్ని కూడా కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చినా నేను కాంగ్రెస్‌ను వీడలేదు" అని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోంది

డిమాండ్ చేశారు. ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న భోజన బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్జీటీల బదిలీల నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పడ్డ సుమారు 9 వేల ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ సరఫరా చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తామన్న సిబ్బందిని వెంటనే నియమించాలన్నారు. విద్యార్థులకు జత బట్టలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా, రెండు జతల బట్టలు అందించాలన్నారు. విద్యార్థుల ఆకలి తీర్చే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సర్వశిక్షా అభియాన్, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేశారు

అందుకే తమకు భవిష్యత్ లేదని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. అభివృద్ధి కోసం బీఆర్ఎస్ కార్యకర్తలే ఈ రోజు ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపుతున్నారని అన్నారు. ఇరు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దోచుకున్న పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ని కేసీఆర్ ఆలింగనం చేసుకోలేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కే సాధ్యమని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.

## మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయా రిలాక్స్‌గా ఉన్నా జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్

పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు, జగ్గారెడ్డి అభిమానులు భారీ ప్రదర్శన నిర్వహించి కేట్ కట్ చేశారు. కార్యకర్తలు, నేతలు వేలాదిగా తరలివచ్చారు.ఈ సందర్భంగా ఈరోజు (ఆదివారం) జగ్గారెడ్డి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కాబట్టి పనులు చేసుకుందామని చెప్పారు. సంగారెడ్డి ప్రజల కోసం అభివృద్ధిలో జవాబుదారీగా ఉంటానని మాటిచ్చారు. రెండు నెలల తర్వాత ప్రతి సోమవారం సంగారెడ్డిలోని రాంనగర్‌లో తన ఇంటి వద్ద అందుబాటులో ఉంటానని వివరించారు. కార్యకర్తలు ఎవరూ గాంధీ భవన్‌కు రావొద్దని వస్తే తాను కలవలేను, మాట్లాడలేనని తెలిపారు. తన కూతురికి పెళ్లి చేయాలి.. కొడుకు బిజినెస్ పెడతానని డబ్బులు అడుగుతున్నాడని చెప్పారు. అప్పులు తీర్చడానికే తన జీవితం సరిపోతుందని అన్నారు. ఈ ఇరవై ఏళ్లలో సంగారెడ్డిలో బోనాలు, దసరా ఉత్సవాల కోసం 20 కోట్ల రూపాయలు ఖర్చు చేశానని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో బోనాల సందడి

ఆధ్వర్యంలో ఆదివారం లంగర్‌హౌజ్ చౌరస్తాలో ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రులు బోనాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేశారు. అక్కడి నుంచి పట్టు వస్త్రాల ఊరేగింపు, తొట్టెల ఊరేగింపు గొల్కొండ కోట వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమం మొత్తం దేవాదాయ ఆధ్వర్యంలో జరిగింది.. బోనాల నిర్వహణ ఖర్చు కోసం ప్రభుత్వం తరఫున రూ. 11లక్షల చెక్‌ను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, గోల్కొండ ఈవో శ్రీనివాస రాజుఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ జయంతిలో పాల్గొననున్న ఎంపీ రఘురాం రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్. రాజశేఖర రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జరిగే వేడుకల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎంపీ హాజరు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల సమక్షంలో వైఎస్సార్ కు ఘన నివాళులు అర్పించి .. ఆ మహనీయుని సేవలను స్మరించుకోనున్నారు.

## పగడాల పాపయ్యకు దయాకర్ రెడ్డి పరామర్శ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పగడాల పాపయ్య ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం బారినుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రేపు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయాల్లో వైయస్ జయంతి వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఖమ్మం, కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ క్యాంప్ కార్యాలయల ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మొహర్రం ముహర్రమ్-ఉల్-హరామ్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో ఆఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ముహర్రమ్–ఉల్–హరామ్, అని పిలువబడే ఈ ముహర్రం, ఇస్లామీయ కేలండర్ లోని మొదటినెల, ఇస్లామీయ సంవత్సరాది (తెలుగు నెలలలోని చైత్రమాసము లాగా). మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల. ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం, అనగా ముహర్రం యొక్క పదవతేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం, మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం'. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ 'మాతం' చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే. ఇమామ్ హసన్, ఇమామ్ హుసైన్ ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్‌ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా. అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్‌ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు. మావియా కుట్ర ఫలించింది. అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు. నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ననుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చలకోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు. యజీద్‌కు విషయం తెలిసింది. పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైన్‌ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్‌ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు, కుటుంబ సభ్యులు, స్త్రీలు, పిల్లలు కలసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు. పది రోజులు యుద్ధం జరిగింది. ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది. పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు. ప్రార్థనలో నిమగ్నమై ఉండగా



శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్‌ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది.

**మదార్ సాహెబ్ షేక్**
**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు**
**9440449642**

## మధిర నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం బట్టి







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. మొదటగా రూ. 440.00 లక్షల అంచనా వ్యయంతో వల్లాపురం నుండి గంధసిరి వరకు బిటి రోడ్డు. రూ. 750.00 లక్షల అంచనా వ్యయం తో గంధసిరి నుండి పెద్దమండవ వరకు బిటి రోడ్డు ,రూ. 325.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి అమ్మపేట శ్రీ వెలగొండ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు, రూ. 545.00 లక్షల అంచనా వ్యయంతో గంధసిరి నుండి బాణాపురం వరకు బిటి రోడ్డు, రూ. 430.00 లక్షల అంచనా వ్యయంతో పెద్దమండవ నుండి మల్లారం బిటి రోడ్డు, రూ. 290.00 లక్షల అంచనా వ్యయంతో వల్లభి నుండి మంగాపురం బిటి రోడ్డు, రూ. 300.00లక్షలఅంచనా వ్యయం తో వల్లభి మల్లారం రోడ్డు నుండి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు బిటి రోడ్డు, రూ. 280.00 లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి మల్కాపురం వరకు బిటి రోడ్డు ,రూ. 230.00లక్షల అంచనా వ్యయంతో మల్లారం నుండి గంధ్రాయి వరకు బిటి రోడ్డు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 30 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రూపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం. ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వనపర్తి కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని అలాగే ప్రతి గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణలు జరుగుతున్నాయి ఆయన అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అందులో భాగంగానే కేక్ కటింగ్ చేయడం జరిగిందని అన్నారు.ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న ఈ సమాజంలో ఈరోజు ఈ సమాజంలో మాదిగ ప్రజలు కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే అది కేవలం మందకృష్ణ మాదిగ గారి పుణ్యమే అని అన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు,పెన్షన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిది.అదేవిధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరాబాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు మందకృష్ణ మాదిగ గారు ఎనలేని కృషి చేశారు. ఈరోజు ఈ ప్రైవేట్ హాస్పిటల్ లో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు వర్తిస్తున్నాయంటే అది కేవలం మందకృష్ణ మాది గారి పుణ్యమే అని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మందకృష్ణ మాదిగ గారికి ఎంతో కాలంగా రుణపడి ఉన్నామని అన్నారు.తదనంతరం ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ గారి మిత్రబృందం ఎమ్మార్పీఎస్ నేపథ్యం మాదిగ దండోరా చేసిన సంక్షేమ పథకాలు అమలు మీద తన మాట పాటతో అలరించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు గట్టు స్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కో కన్వీనర్ కొమ్ము చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం.డి బాలమియా మైనార్టీ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చుక్క సతీష్



బీసీ నాయకులు మహిళలు యువకుల తదితరులు పాల్గొన్నారు.కాంప్లెక్స్ లలో రెంట్స్ పై అధికారులు దృష్టి సాగించాలి గతం లో పట్టణ శుభ్రతకు ఒక మిషన్ తెచ్చారు.ఆ మిషన్ కి అధిక సంఖ్యలో ఆర్థిక నిధులు కేటాయి%శీ%చారు ఆ మిషన్ ఏమైంది నూతన ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టణ అభివృద్ధి కోసం నిర్వహించే కౌన్సిల్ సమావేశాని కి మీడియా ను అనుమతి ఇవ్వాలి లేదా వీడియో రికార్డు బహిరంగ పరచాలని కోరారు.

# ఆ మూడూ వ్యక్తి స్వేచ్ఛనూ హరించే చట్టాలు

**- పోలీసులకు న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసే అధికారం**
**- దేశద్రోహం పేరిట ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగ విరుద్ధం**
**- మూడు క్రిమినల్ చట్టాల అమలు- పర్యవసానాలు - ప్రమాదాలు సెమినర్లో ఐలూ రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ**
**- ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా అమలు : సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు అత్యంత దుర్మార్గమైనవని ఐలూ రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ చట్టాలన్నీ వ్యక్తిగత స్వేచ్ఛను సైతం హరించి వేస్తాయన్నారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో అదివారం ఏర్పాటు చేసిన 'మూడు క్రిమినల్ చట్టాల అమలు పర్యవసానాలు ప్రమాదాలు సెమినర్ 'లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. మూడు చట్టాలున్న శిక్షను పదేళ్లకు పొడిగించటం ఎంత వరకు సమంజసం అని కొల్లి సత్యనారాయణ ప్రశ్నించారు. ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్ లను భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సంహిత, భారతీయ సాక్షి సంహితగా మార్చడంతో పాటు కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నారన్నారు. ఈ చట్టాల మార్పు వెనుక క్రమేణా ఇతర దేశాల నుంచి తీసుకొచ్చిన చట్టాల్లో మార్పు పేరుతో మొత్తంగా రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర దాగుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను తొలగించి, ప్రతిపక్షాల వాక్ స్వాతంత్ర్యాన్ని హరించి వేస్తారన్నారు. దేశద్రోహం, రాజద్రోహం పేరుతో సెక్షన్ 152లో చేసిన మార్పుతో దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీశారనే పేరుతో పదేళ్లపాటు శిక్షించే అధికారం ఇచ్చారన్నారు. ప్రాథమిక హక్కులకు సైతం ఇది భంగం కలిగిస్తుందన్నారు. మారణాయుధాలతో తిరగ కూడదనే చట్టాన్ని సైతం రద్దు చేశారని తెలిపారు. వ్యక్తిగత ప్రైవసీని హరించేలా చట్టం చేశారన్నారు. పోలీసులకు విస్తృత అధికారాలు ఇవ్వటం సరికాదన్నారు.

**ఏకపక్షంగా అమలు: నున్నా**

పార్లమెంట్ లో కానీ న్యాయవాదులతో కానీ ఎలాంటి చర్చ లేకుండానే కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చారని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ మూడు చట్టాలను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసే అధికారం పోలీసులకు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. దేశద్రోహం పేరిట ఇచ్చిన నిర్వచనం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దర్యాప్తు పేరుతో వ్యక్తిగత స్వేచ్ఛను హరించటం సరికాదన్నారు. ఈ సెమినార్ లో ఐలూ రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, జిల్లా బార్ కౌన్సిల్ కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలూ జిల్లా కార్యదర్శి నల్లమల నవీన్ చైతన్య, రాష్ట్ర నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం

**- బాధిత కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు**
**- పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లా, జడ్పీ చైర్మన్ కమల్ రాజు,ఎమ్మెల్సీ మధు,సండ్ర**







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాలతో మృతి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధి బృందం అన్నారు. తొలుత జిల్లా పోలీస్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంత రం ప్రొద్దుటూరు గ్రామంలో బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్మీట్ లో రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మృతిని కుటుంబానికి సర్వత న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వేము వస్తాం అని తెలిసే వరకు కూడా స్థానిక ఎమ్మెల్యే భట్టికి రావడానికి సమయం లేదు అని, వేము వస్తున్నాం కాబట్టి వచ్చాడు అని దుయ్యబట్టారు. కనీసం బాధిత కుటుంబానికి సహాయం చేయాలి అనే ఇంగితజ్ఞానం కూడా భట్టి విక్రమార్క కు లేదు అని మండిపడ్డారు. ఈ జిల్లా లో ముగ్గురి మంత్రులలో ఒక్కరికి కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి అని లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. భట్టి విక్రమార్క బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితుల ఇంటికి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రతినిధుల బృందంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,జడ్పీ చైర్మన్,నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య బాధాకరం

**- పుట్టింది బతకడానికి చావడానికి కాదు**
**- నిష్పాక్షికంగా విచారణ.. బాధ్యులు ఎవరైనా కఠిన చర్యలు**
**- అంతా నా వాళ్లే.. రాజకీయాలకు స్థానం లేదు**
**- రైతు ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేస్తాం, అన్ని విధాల ఆదుకుంటాం**
**- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన చేపల సొసైటీ, ఇరిగేషన్ కు సంబంధించి.. తన భూమి, వేసినటువంటి మెరకను తొలగించారని రైతు ప్రభాకర్ మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు మీడియా ద్వారా మిగతా వారిద్వారా తెలిసింది. రైతు తండ్రి తో మాట్లాడాను, వారి శ్రీమతితో పిల్లలతో మాట్లాడాను, జరిగిన సంఘటన చాలా బాధాకరం, ప్రాణం చాలా విలువైనది, మనం పుట్టింది బతకడానికి కానీ చావడానికి కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించిన అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కారం మార్గం వెతుకొని బతకడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎవరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. రైతును ఆత్మహత్యకు పురిగొల్పి.. దానికి దారి తీసిన పరిస్థితులు కల్పించిన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే.. నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులైన వారి పైన చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇక్కడ అందరూ మా వాళ్లే..అందరూ నావాళ్లే..జరిగిన పొరపాటుకు ఎవరూ కారణమైన సరే..ఎవరిని ఉపేక్షించేది లేదు,ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. బాధితకుటుంబానికి తప్పనిసరిగా న్యాయం జరిగేటట్టుగా .. ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా... రైతు ప్రభాకర్ భూమికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అన్నారు. చేపల సొసైటీ, ఇరిగేషన్, రెవెన్యూ వారితో మాట్లాడి సమస్య ఏంటో తెలుసుకొని.. శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ను ఆదేశించానుఅన్నారు. పిల్లలు చదువుకోవడానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిగా ఏర్పాటు చేస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. వారు చదువుకున్నంత కాలం చదివిస్తాను ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఇతరత్రా సమస్యలకు సంబంధించి కుటుంబ సభ్యులు రాసి ఇచ్చారు వాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం ఎలాంటి ఇబ్బంది లేదు అన్నారు. ఇక్కడ అందరూ మావాళ్లే.. ఇటువంటి కేసుల్లో అసలు పార్టీలకు సంబంధమే లేదు... స్థానం లేదు ఇది మానవత్వంతో అందరూ చూడాల్సిన సంఘటన.. ఏ పార్టీ వారైనా మనిషే.. మనిషి ప్రాణం విలువైనది అని పేర్కొన్నారు. ఈ సంఘటనలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు. రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,జడ్పీ చైర్మన్,నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**- ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి**



**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. అదివారం ఉదయం మక్తల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

TELTEL12273

తెలుగు దిన పత్రిక





# మక్తల్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

## - ఈనెల 9న సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాపై రివ్యూ సమావేశం

## - మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,తెలంగాణ ముచ్చట్లు:** నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గం కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ ప్రాంత వాసులు తన మీద ఎంతో నమ్మకంతో దాదాపు 18 వేల మెజారిటీతో గెలిపించారని అన్నారు. గత ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, తన గురించి మక్తల్ ప్రజలతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు మరియు ఇతర మంత్రులు, నాయకులు అందరికీ తెలుసని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే గార్ల మరియు ఇతర నాయకుల ఆశీస్సులతో తనకు పోటీ చేసే అవకాశం వచ్చిందని అన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రివ్యూలో భాగంగా విద్య, వైద్యం, సాగు నీటి రంగంపై మక్తల్ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న సమస్యల్ని సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కొరకు దాదాపుగా 40 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను తాపత్రయ పడుతుంటే, కొందరు తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని, అందరూ కలిసి వచ్చి విలువైన సూచనలు, సలహాలు అందించి ఈ ప్రాంతంకోసం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ళ వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, సూరయ్య గౌడ్,వల్లంపల్లి లక్ష్మణ్, శ్రీనివాస్, ఆడెం శ్రీనివాస్, గడ్డంపల్లి రమేష్, కావలి రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ సుపరిపాలన చూస్తారు..: చంద్రబాబు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తానని.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు ఫలప్రదంగా జరిగాయన్నారు. విభజన వలన కంటే.. జగన్ పాలనతో ఏపీ ఎక్కువ నష్టపోయిందని, ఏపీలో కూటమి రాకపోయి ఉంటే.. తెలంగాణకు ఆంధ్రకు వంద శాతం తేడా ఉండేదన్నారు. తెలంగాణలో యువతకు, చదువుకున్న వారికి నాయకత్వం అప్పగిస్తామని, తెలంగాణ గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒకస్థాయికి వచ్చేసిందని, తలసారి ఆదాయంలో తెలంగాణ.. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర కంటే ముందుందన్నారు. తెలంగాణను తర్వాత స్థాయికి తీసుకెళ్ళటానికి ఇక్కడ నాయకులకు అవకాశముందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బందుల నుంచి గట్టెకించే బాధ్యత తనదన్నారు. పక్క రాష్ట్రంతో గొడవలు పెట్టుకుంటే.. అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకుందామని, రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు తనకు తెలుసునని చంద్రబాబు అన్నారు. విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, అభివృద్ధి కోసం ఐక్యమత్యంతో పని చేద్దామని సూచించారు. జై తెలంగాణ .. నినాదంతో సీఎం చంద్రబాబు తన ప్రసంగం ముగించారు.








# ఈ రఘురాముడు..మీ అందరివాడు

## - రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తా - సీపీఎం, (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయాల సందర్శనలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి - సాయిబాబా ఆలయంలో - పూజలు, కరుణగిరి చర్చిలో ప్రార్థనలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, అందరివాడిగా ఉండి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆయన నగరంలోని వీడీవోస్ కాలనీలో సాయిబాబా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయిస్ చర్చిని సందర్శించి అక్కడ ప్రార్ధన చేశారు. ఆ తర్వాత సీపీఎం, సీపీఐ(మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయానికి సహకరించినందుకు ఆ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు ఎంపీ కి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..తన గెలుపును.. అందరి విజయంగా భావిస్తానని కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థిగా ప్రజాస్వామ్య పరిరక్షణకు తనవంతుగా లోక్ సభలో గళం విప్పుతానని అన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. ఓ ఎంపీగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా కలిసి విన్నవించొచ్చని అభయం ఇచ్చారు. సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నిరంకుశ బీజేపీని నిలువరించేందుకు ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని, భవిష్యత్తులోనూ ప్రజా వ్యతిరేక పోరాటాలలో కలిసి వస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్, రైతాంగ సమస్యలను ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకురాగా.. జిల్లా మంత్రులతో సంప్రదించి త్వరితగతిని పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రావు, మిక్కిలినేని నరేందర్, సీపీఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, సుబ్బారావు, కళ్యాణ%శీ% వెంకటేశ్వరరావు, బషీరుద్దీన్, డాక్టర్ భారవి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వె%శీ%కటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ , గుర్ర%శీ% అచ్చయ, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, సీవై.పుల్లయ్య, శివలింగం, కమ్మ కోటి నాగేశ్వరరావు, పుసులూరి నరేందర్ ఝూన్సీ, ఆజాద్, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం..

## చార్‌థామ్ యాత్ర నిలిపివేత



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతుండటం, ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. గర్వాల్ ప్రాంతంలో ఆది, సోమవారాల్లో భారీ నుంచి అతి భారీ స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో చార్‌థామ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు గార్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే తెలిపారు. వాతావరణ పరిస్థితి చక్కబడే వరకూ యాత్రికులు వేచిచూడాలని, ఎక్కడున్న వారు అక్కడే ఉండాలని సూచించారు.కాగా, గత కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నారు. దీంతో బద్రీనాథ్ వెళ్లే హైవేపై రాకపోకలపై అధికారులు ఆంక్షలు విధించారు. శనివారంనాడు కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నుంచి బైక్‌పై తిరిగి వస్తున్న హైదరాబాద్‌కు చెదిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్య ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదేరోజు ఉత్తరాఖండ్‌లని రామనగర్ వద్ద వర్షాల ఉధృతికి ఒక వంతెన కుప్పకూలింది. జోషిమఠ్ సమీపంలోని విష్ణు ప్రయాగ్ వద్ద నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నట్టు అధికారులు ప్రకటంచారు. ఐఎండీ రెడ్ అలర్ట్ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# పార్టీ కార్యాలయంలో ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతికకాయాన్ని ఖననం చేసేందుకు హైకోర్టు నిరాకరణ

**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :** దారుణ హత్యకు గురైన బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు విభాగం అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయాన్ని పార్టీ కార్యాలయం ఆవరణలో ఖననం చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు ఆదివారంనాడు తోసిపుచ్చింది. చెన్నైలోని పార్టీ కార్యాలయం వద్ద తన భర్త మృతదేహాన్ని ఖననం చేయాలని కోరుతూ ఆర్మ్‌స్ట్రాంగ్ భార్య కె.పోర్కోడి ఈ పిటిషన్ వేశారు. పార్టీ ఆఫీసు రెసిడెన్షియల్ ఏరియాలో ఉన్నందున పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని జస్టిస్ వి.భవానీ సుబ్బరాయన్ పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా మరేదైనా లొకేషన్ అనుకుంటున్నారా అని పిటిషనర్‌ను ప్రశ్నించారు. తిరువళ్లూరు ప్రాంత్రాన్ని పిటిషనర్ సూచించడంతో పొత్తూరు పంచాయతీలోని ఒక ప్రైవేట్ భూమిలో ఖననం చేయడానికి కోర్టు అనుమతించింది. ఒక స్మారకాన్ని కూడా నిర్మించాలనుకుంటున్నట్టు ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబం చెప్పడంతో తొలుత అంత్యక్రియలు ఎలాంటి అలజడులు లేకుండా పూర్తి చేయాలని, ఆ తర్వాత స్మారకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని జస్టిస్ భవానీ సుబ్బరాయన్ సూచించారు.ఆర్మ్‌స్ట్రాంగ్ (47)ను గత శుక్రవారం సాయంత్రం ఆయన ఇంటికి సమీపంలో ఆరుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా నరికి చంపారు. ఈ హత్య తీవ్ర సంచలనం సృష్టించడంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఎనిమిది మంది అనుమానితులను




పోలీసులు ఇంతవరకూ అరెస్టు చేశారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. కాగా, ఈ హత్యపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com